# ఏది కర్మ - ఏది ప్రయోజకత్వం

'కాశికృష్ణ'

ఉదయం ఏడున్నరయింది సూర్యబగవానుడు తన డ్యూటీ చేస్తున్నాడు రాత్రంతా బ్యూటి ఫుల్‌గా తన డ్యూటీ చేసిన అమల దస్సిపోయినట్లు కొంటి విసుగుతో నలిగిన మల్లె చెండును మెల్లగా మూలకు విసిరేసి జడను సరిచేసుకుని బెడ్‌రూం తలుపు తీసి ఇవతలి కొచ్చి నిశ్శబ్దంగా డ్రాయింగ్ రూం గుమ్మం ముందు నిల్చున్నది అలాంటి దృశ్యాన్ని తనులోగడ చాలా సార్లు చూసినా ఈరోజున ఏదో ప్రత్యేకత కనిపించింది టేబుల్ మీద కాగితాలూ మూసిన పత్రికలూ రెఫరెన్స్ పుస్తకాలూ ఇండియను పీనల్ కోడ్ ఎవిడెన్స్ యాక్ట్ అన్నీ యధాస్థానంలోనే ఉన్నాయి ఏదో విషయం ఏదో ఆలోచన

కాని ఈరోజున భర్త చేతిలో ఆ కనకాంబరం రంగు

తను మూడ్‌లో ఉన్నప్పుడు జాలిగా చూసి వెళ్ళి పొమ్మని మొదటి రాత్రే చాలా ఖచ్చితంగా చెప్పేడు శ్రీకాంత్ ఎవరయినా తన మూడ్‌ని స్పాయిల్ చేస్తే సహించలేడు కారణం కాన్సెన్‌ట్రేషన్ పట్టాలు తప్పుతుంది

అప్రూవ్డ్ ప్రొబేషనర్ అయి ఇంక్రిమెంట్ కోసం ఎదురు చూస్తున్న అమలకు ఆ వాతావరణం కొంచం అలవాటు కావటంచేత ఆదృశ్యాన్ని చూసి ఇవతలకు వచ్చేసింది

అమలా కాఫీ ఇవ్వనా అన్న అత్తగారి పిలుపుతో ఐదునిమిషాల్లో ముఖం కడుక్కొని వచ్చేసింది అమల తలవంచుకుని కాఫీ గ్లాసు తీసుకుని తలెత్తి అత్తగారి ముఖంలోకి చూళ్ళేక తల వంచుకొనే కాఫీ తాగుతూ గోడవారన కూర్చున్నది కోడలు ముఖ కవళికల్లో మార్పుని కొన్ని సందర్భాల్లో చూసిన అత్తగారికి ఈ నాటి ఈ మార్పులోని ఆంతర్యం అర్థం కాలేదు

లాయర్ విశ్వనాథ్ పేరెన్నిక గన్న లాయర్ మూడు ల్యాండ్ సీలింగ్ కేసులూ ఆరు మర్డర్ కేసులూ అన్నట్లు ఆయన పుష్కలంగా సంపాదించాడు ఇంకా సంపాదిస్తున్నాడు ఇంకా ఇంకా సంపాదించ బోతాడు–

కాని ..... కాని......

ఆయన ఫోన్ చేస్తే కాలేజీలో హైస్కూల్లో ఆయన పిల్లలకు సీట్లిచ్చారు గుమాస్తాతో కబురు చేస్తే ట్యూషన్లు చెప్పే లెక్చరర్లు ఆయన పిల్లల్ని ట్యూషన్లకు పంపించ మన్నారు కారణం కొన్ని విద్యా సంస్థలకూ ఎలక్ట్రిసిటీ బోర్డుకూ కొన్ని ధార్మిక సంస్థలకూ ఆయన లీగల్ ఎడ్వైజర్

ఆయనకు ముగ్గురు కొడుకులూ ఓ కూతురూ

ఈ రోజుల్లో ఓ సూక్తి ఉన్నది

నువ్వు డాక్టర్నో ఇంజినీర్‌నో కంపెనీ ఎగ్జిక్యూటివ్‌నో చార్టర్డ్ ఎకౌంటెంట్‌నో అల్లుడుగా తెచ్చుకోగలవు కాని నీ కొడుకుని డిగ్రీకూడా పాస్ చేయించలేవు

పెద్దకొడుకు అమలభర్త శ్రీకాంత్ ఓ ఫెయిల్డ్ బీ కాం

రెండో కొడుకు బారత్ ఐ టి ఐలో సివిల్ ఇంజనీరింగ్ చదివి అన్ని సబ్జక్ట్సులోనూ కలిపి అరవై ఎనిమిది మార్కులు తెచ్చుకున్నాడు ఒక్కొక్క పేపర్‌లో విడిగా చూస్తే 8 నుంచి 12 మార్కులు మాత్రం వచ్చాయి

మూడోవాడు జయగోపీ టెన్త్ తప్పి మళ్ళీ అక్టోబర్ పరీక్షలకు వెళ్ళబోతున్నాడు

కూతురూ అల్లుడూ ఢిల్లీలో అల్లుడు సెంట్రల్ సర్వీసెస్‌లో గ్రేడ్ టూ ఆఫీసర్

★ ★ ★ ★ ★

ఫోన్ మోగింది లాయర్ విశ్వనాథ్ ఫోన్ తీసుకున్నాడు

హల్లో నేను నందకిషోర్ని

నమస్కారం ఎడిటర్ బయ్యా ఎనీ న్యూస్

మన డాక్టర్ బాబు అమెరికానుంచి ఎల్లుండి ఢిల్లీ వస్తున్నాడు

నువ్వేదో కిళ్ళీ నవులుస్తూ మాట్లాడుతున్నావ్

ఫోన్లో జరదా వాసనొచ్చిందా ఎంతయినా క్రిమినల్ లాయర్ కదా రాగానే సన్మాన సత్కారాలు ఎట్లాగూ ఉంటయ్యి పార్టీ మీ ఇంట్లో ఏర్పాటు చేద్దామని

పార్టీ మాఇంట్లోనా బార్యనయినా బజార్లో ముద్దు పెట్టుకోవటం నేరం మందయినా విందయినా ఓ మాంచి హోటల్లో ఎరేంజ్ చేద్దాం న్యాయవాది సలహాలు శీర్షికలో నావ్యాసం

మరో మూడు వారాల్లో ప్రారంబం సరే మళ్ళీ ఫోన్ చేస్తాను చిత్రా హోటల్లో పార్టీ ఎరేంజ్ చేద్దాం

ఓ కే

స్కాచ్ హోచ్

ఓ కే

ఇద్దరూ ఫోన్‌పెట్టేశారు

లాయర్ విశ్వనాథ్ డైనింగ్ టేబుల్ ముందు కుర్చీలో చేర్లబడి కూర్చుని రెండు ముద్దలు తిని గోడ వారన తలొంచుకుని నిల్చున్న కోడలు అమలతో అన్నాడు వంట్లో నలతగా ఉన్నదా

ఆ అడగవలసిన నాలుగు ముక్కలూ కోడలి చేతనే అడిగిద్దా మనుకున్నది ఆయన బార్య బారతీదేవి

కోడలు నలతగా ఉంటే తను తాత కాబోతున్నా ననే కోరిక ద్విగుణీకృతం కావటం అనేది ప్రతి తాత గారి బర్త్ రైట్ మావగారూ కాని కొంతమంది తాతలకు స్వార్థం జీర్ణించి పోతే ఆ పుట్టే మనవడు తాతగారి జుట్టు పీకుతాడు గాని తండ్రి వొళ్ళో కూర్చోలేడు అన్నది అమల

ఇదేదో పెద్ద కాంప్లెక్స్ ట్రబుల్ అనుకున్నా డాయన ఇంత పెద్ద కాంప్లెక్స్ సెంటెన్స్‌నీ బిట్ ళ్ళుస్సుగా మార్చి జవాబులు రాబడదామనుకున్నా డాయన ఆ రోజు శనివారం కోర్టుకి శలవయినా పార్టీలు పుట్టి ముణిగినట్లు వచ్చి కూర్చున్నారు కాని ఇవాళ ఈ పీజ్‌లెస్ కేసుకే ప్రాదాన్యత ఇచ్చాడాయన

ఇంతకీ నేను తాత నవుతానా లేదా?

నిన్నటి వరకూ నేనూ ఆ కోరికతోనే ఉన్నాను ఈ ఉదయం ఐదున్నర నుంచీ ఆ కోరికను పోస్ట్‌పోన్ చేసుకున్నాను

కారణం

మావగారి స్వార్థ పరాయణత్వం

కంచంలో చెయ్యి కడుక్కుని భార్య చెంపలు

వాయిద్దామనుకున్నాడాయన కాని తమాయించుకున్నాడు భార్య భారతి వైపు కోపంగా చూసేడు

మీరు కోడలు మాటలు విని నా మీద మండి



పడుతున్నారుగాని కోడలు మనస్సుని అర్థం చేసుకోడం లేదు లోపలికి డిగ్రీ ఉన్నది

భార్య మాటల్లోనూ ఏంత దోంబి శనిఎంచింది ఇద్దరి దండయాత్రనూ తను భరించక తప్పదు ఈ దండయాత్రకు ప్రాదాన్యత ఉన్నట్లే అనిఎంచింది

‘ మనోవ్యదకు కారణం? ముద్ద నవులూ కోడలు వైపు చూసి అన్నాడాయన

మీరు పేరెన్నికగన్న లాయరు మీ తెలివి తేటలకీ సహృదయతకీ సంపాదనకీ లీగల్ బ్రెయినికీ అందరూ హారతి పడతారు కాని మీలో ఒక్క పెద్ద దుర్గుణం ఉన్నది మావగారూ అని తనగదిలోకి వెళ్ళింది కళ్ళు తుడ్చుకుంటూ అమల

ఇంతటి అభాండానికి కారణం అంతటి లాయర్‌కీ అర్థం కాలేదు బోజనం ముగించాడాయన

భారతీ! కోడలు మనో వ్యదకు కారణం

శ్రీకాంత్‌ని అడగండి

కొడుకు శ్రీకాంత్‌ని అడిగాడాయన అమల మనోవ్యదకు కారణం ఎమిటని

అమల మనోవ్యదకు కారణం నాకూ తెలీదు నాన్నగారూ అమ్మ చెప్పలేదా ఎంతయినా ఆడవాళ్ళ గొడవలు మగవాళ్ళకు అర్థంకావు ...కాంత్

అఫీస్ ... ...ల్వింగ్ ఛైర్లో కూర్చుని సిగిరెట్ పొగవదులూ తాపీగా ఆలోచిస్తున్నాడాయన ఈ గాలి వానకు కూ దొరకనే లేదు

శ్రీకాంత్ డ్రెస్ చేసుకొని ఎక్కడికో వెళ్ళబోతున్నాడు రెండో వాడు భారత్ తన రూంలో పోర్టబుల్ టీ వీ లో క్రికెట్ మ్యాచ్ చూస్తున్నాడు

ఆగదిలో వున్న మూడు కుర్చీల్లో నలుగురు స్నేహితులు బెడ్ మీద మరో నలుగురు కూర్చున్నారు అందరికీ క్రికెట్ ఇష్టం లేదు ఇద్దరు రికార్డ్ ప్లేయర్ వేసుకుని ఆగదిలోనే డాన్స్ చేస్తున్నారు లోపల తలుపు బోల్ట్ వేసుకున్నారు

ఇంగ్లీషు మ్యూజిక్ ఇంపయిన పాట

తలుపు తట్టింది అమల దబ్ దబ్ దబ్ పదిసార్లు తలుపు తీశాడు భరత్

వాట్ వదినా

ఇది ఇల్లా క్లబ్బా

ఇంట్లో ఉన్న క్లబ్బు మా అబ్బసొమ్ము

ముఖం చిట్లించి కోపంగా చూసేడు

‘మీ అబ్బ సొమ్మయినా ఇంట్లో ఇట్లా బిహేవ్ చెయ్యటం పరువు తక్కువ స్టాప్ దట్ మ్యూజిక్ వాళ్ళని పంఎంచెయ్

ది సీబ్ ఫైరూమ్ అండ్ దే ఆర్ మై బూజమ్ ఫ్రెండ్స్ తలుపు నెమ్మదిగా వేశాడు అమలకు కోపం రాలేదు నిశ్చేష్టురాలూ కాలేదు ఈ సంఘటన చాలా రోజుల్నుంచీ చూస్తున్నదే

మూడోవాడు జయగోపి తనగదిలో తలుపు వేసుకొని సెక్స్ పత్రిక చదువుతూ చెయ్యిచాచి గోడనున్న బజర్ నొక్కేడు

పనిమనిషి రత్తమ్మ వచ్చింది

ఏం బాబూ అన్నది

## ఏదీ కర్మ – ఏది ప్రయోజకత్వం

చూడూ వదిన్నిగాని అమ్మనుగాని స్ట్రాంగ్ టీ తెమ్మను నువ్వు తెస్తే రెవిష్ చెయ్యను"

రత్తమ్మ వెళ్ళి చెప్పింది అమల టీ కప్పు తీసుకుని నెమ్మదిగా గదిలోకి వెళ్ళింది.

గోపీ లేచి కూర్చుని పత్రిక మూసి బెడ్ కింద పెట్టేడు

అక్టోబర్ పరీక్షల్లో సెక్స్ ప్రశ్నలు వస్తయ్యా గోపీ టీ కప్పు చేతికి ఇచ్చి ఎదురుగా కుర్చీలో కూర్చున్నది అమల

ఇది జూలై నెల అక్టోబర్ ఇంకా మూణ్నెల్లు ఉన్నది వదినా కొంచం టెంపరరీ రిలాక్సేషన్. ప్రతి పత్రిక లోనూ అశ్లీలం ఎక్కడో ఉంటూనే ఉంటుంది అశ్లీలం కూడా జీవితంలో ఒక భాగం."

అతని రెండు దవడలూ వాయించింది అమల. ఖిన్నుడై తల్లితో కంప్లైంట్ చెయ్యటానికి వెళ్ళేడు జయగోపీ ఆవిడ మాట్లాడలేదు

ఆరాత్రి బెడ్‌రూం నంబర్ వన్‌లో "కోడలు మనస్తాపానికి కారణం అంతటి అడ్వొకేట్ గారూ మళ్ళీ అదే ప్రశ్న వేసేడు

ఈరోజున మనం ఇట్లా ఉన్నామంటే మీ మేధస్సు తెలివి తేటలూ వృత్తి పరంగా పేరు ప్రతిష్టలూ గౌరవ మర్యాదలూ అని అందరికీ తెలుసు ఆ పేరు ప్రతిష్టలూ గౌరవ మర్యాదల వల్ల మీ వ్యక్తిత్వం స్టేటస్ ద్విగుణీకృతం అయిందేకాని వెనక్కు తిరిగి చూస్తే వెన్ను లో నుంచీ వణుకూ చలీ అన్నది బారతి

నావల్ల మీరు పడుతున్న ఇబ్బందులు ఏమిటో అదో రకంగా చూస్తూ అన్నాడాయన

శ్రీకాంత్‌కి మీరు ఉద్యోగం ఎందుకని ఇప్పించ లేదు

ఇదా కోడలి కోపానికి కారణం అని నవ్వేశా రాయన

"అంతే కాదు. వాడికొక గరల్ ఫ్రెండ్ కూడా"

ఇప్పుడు నిశ్చేష్టుడై చూసాడాయన.

"ఎవరా అమ్మాయి?"

"అమ్మాయి ఎవరయినా, మీ నిర్లిప్తతే పెద్దవాడి భవిష్యత్తుని పాడు చేసింది."

"నా నిర్లిప్తత....?!" అడ్వొకేట్‌గా కొన్ని వందల కేసులు ఆయన టేక్ చేసినా, ఇలాంటి కేసు ఆయనకు సందర్భపడలేదు. నేను ఏ విషయంలో నిర్లిప్తతగా ఉన్నాను అని తనను తనే ప్రశ్నించుకున్నాడు. పది నిమిషాలు గడిచినా ఆయనకు సమాధానం దొరకలేదు. తన పిల్లల విషయంలో తను చేసిన తప్పేమిటి?

"శ్రీకాంత్‌కు ఉద్యోగం మీరు ఇప్పించలేరా" మళ్ళీ అదే ప్రశ్న వేసిందావిడ. ఆ ప్రశ్నకు సమాధానం చెప్పటానికి ఆయనకి తన స్టేటస్ అడ్డొచ్చింది. అయినా తన ఉద్దేశ్యం చెప్పక తప్పదు.

"నా గౌరవ ప్రతిష్ఠలూ, పరువుమర్యాదలూ, అంతస్థు హుందాతనం, అందరికీ తెలుసు. బి. కాం. తప్పిన నా కొడుక్కి ఏదయినా ఉద్యోగం ఇమ్మని ఎవరినయినా అడగడం, నాకు సిగ్గుచేటని నీకు తెలియదా భారతీ."

భర్త ఆ విధంగా మాట్లాడుతుంటే ఆయన స్టేటస్ చుట్టూ డెకరేషన్ చేసి, భావాలంకరణతో ఆ అందాన్ని ఇంకా అందంగా తీర్చి దిద్ది తాను మురిసి పోయిన రోజులు ఆవిడ మర్చిపోలేదు సాటివారిలో సంఘంలో తమ కుటుంబ గౌరవ ప్రతిష్ఠలు ఆయన ప్లీడరీ వృత్తితో అమోఘంగా ఇనుమడిస్తుంటే ఆ సంతోష తరంగాలలో అబినందన పన్నీటి జల్లుతో పొగడ్తల సుంగంద పరిమళ సువాసనలలో సేదతీర్చుకుని ఆ సౌబాగ్యానికి పొంగిపోయేది ఆ రోజుల్లో

ఇప్పుడు ముగ్గురు కొడుకులూ అదే వాతావరణంలో పెరిగి అప్రయోజకత్వంలో పోటీ పడుతున్నారు

"మన ఎల్లల బవిష్యత్తు తీర్చి దిద్ది వాళ్ళకు రెక్కలొచ్చేదాకా చూడటం మీ బాద్యత వో లాయరుగా కోర్టు కేసుల కోసం ఎవర్నైనా మీరు యాచించటం మీకు అగౌరవం కావచ్చు అట్లాగే వాళ్ల బవిష్యత్తు కోసం ఉద్యోగం కోసం మీకు కావలసిన వాళ్లను యాచించడంలో తప్పు అధర్మం లేనేలేదు ఈ విషయంలో మీరు మీ బాధ్యతను విస్మరించారు ఇంకా ఇంకా విస్మరిస్తున్నారు అదే నా బాద కోడలి ఆవేదన

అసలు విషయం ఆయనకు అర్థం అయింది కాని స్టేటస్ బాగా అడ్డు వచ్చింది

"భారతీ నేను నా కొడుకుల కోసం సంఘంలో సాటివారిలో నా ఆత్మగౌరవాన్ని చంపుకొని ఆత్మ న్యూనతాబావాన్ని ఆహ్వానించి అయినవాళ్ళూ కానివాళ్ల ముందూ తలవంచి మా అబ్బాయికి ఉద్యోగం ఇవ్వండి అని నేను ఎవర్నీ యాచించను నా బాద్యతను విస్మరిస్తున్నానని నువ్వే అంటున్నావు

నేను చేసిన చేస్తున్న ప్రతి విషయంలోనూ బాధ్యతాయుతంగానే ప్రవర్తిస్తున్నాను డొనేషన్లుకట్టి ట్యూషన్లుపెట్టి ఫీజులుకట్టి శ్రీకాంత్‌ని కాలేజీలో చేర్పిస్తే వాడు కొన్ని పేపర్లకు పరీక్షకు వెళ్లకుండా వెళ్లానని నిర్భయంగా చెప్పటం నా తప్పా? కొశ్చన్ పేపర్ చూపించమని అడిగితే ఒక ట్యుటోరియల్ కాలేజ్ లెక్చరర్ తీసుకున్నాడని వాడు ఏ అనుమానం కలుగకుండా చెప్పటం నాతప్పా? వాడి ప్యాకెట్ మనీ నెలకు రెండు వందలు ఇస్తుంటే చాలదని వాడు గొడవ చేస్తుంటే మరో యాభై ఇవ్వండని నువ్వు చెప్పినప్పుడు నీ మాటను మన్నించి మరో యాభై ఇవ్వటం నా తప్పేనా బారతీ అన్నాడాయన

ఆయన మాటా సబబేనని అనిపించింది అయినా చేతులు కాలాయి ఆ కాలిన బొబ్బలు ఆవిడని బాధపెడుతున్నాయ్ పలకరించనా వద్దా అని చూస్తున్నది కన్నీరు

ఇటువంటి బి కాం తప్పిన శ్రీకాంత్‌కి ఉద్యోగం ఇవ్వమని ఎట్లా అడగను బారతీ

ఆవిడ కన్నీటిదారలే ఆవిడకు తాత్కాలిక మనశ్శాంతిని ప్రసాదించాయి


### బెడ్‌రూం నంబర్ టూలో-

ఇవాళ నీ ముఖం ఎందుకో కందగడ్డలా ఉన్నది అన్నాడు అమలతో శ్రీకాంత్

మీరు తెచ్చిన కనకాంబరం రంగు చీరలో

అతను అర్థం చేసుకున్నాడు

ఈ నిత్య దరిద్రపు ముఖాన్ని చూశ్లేక ఓ గరల్ ఫ్రెండ్‌తో కులాసాగా బట్ ఐయామ్ నాట



బాటిల్‌బాయ్ లైక్‌మై ఫాదర్

పరుపు మీద నుంచి లేచి వెళ్ళి సోఫాలో కూర్చున్నది అమల

డియర్ సర్ ఆ డైలాగ్‌ని వాడవలసింది నేను కాని బర్త మీద ఉన్న గౌరవం ప్రేమానురాగాలవల్ల అంత గొప్పమాటను అని ఆ మాటకున్న విలువకు ఆ గౌరవాన్ని ఆపాదించలేక పోయాను గరల్ ఫ్రెండ్ కనకాంబరం రంగు చీరె అడిగిందా'

ఎస్ అమలా' యదార్థవాదీ తండ్రి విరోధీ అన్నారు సవ్యంగా ఆలోచిస్తే ఎప్పుడూ అపసవ్యమైన జవాబులే వస్తయ్యి మా నాన్నగారు తన పార్టీలూ కేసులూ ప్లీడరు సవాళ్ళు వాదప్రతివాదనలూ ఫీజులూ క్లబ్బులూ స్టేటస్ కోసం మందు పార్టీలూ దండలూ పొగడ్తలూ ఇట్లా తమ గౌరవ ప్రతిష్ఠల కోసమే పాకులాడారు కాని నేను చదువుతున్నానో లేదోనని ఒక్కసారి కాలేజీ స్టాఫ్‌నో ట్యూషన్ లెక్చరర్‌నో అడిగారా

తండ్రిమీద బాణాలు సంధించారని గ్రహించింది అమల ఇప్పుడే ఈయనకు జ్ఞానోదయం కలిగించాలి నెపాన్ని నెపంతో నే ఎదుర్కోవాలి

పీజులు కట్టి ట్యూషన్ను ఏర్పాటు చేసి పాకెట్‌మనీ ఇచ్చి చదువుకోండి బాబూ అంటే మీరు బాధ్యతా రహితంగా ప్రవర్తించి పరీక్షలు ఎగ్గొట్టటం ఆయన తప్పుకాదు మీ అజ్ఞానం బవిష్యత్తు ఏమిటో తెలీని తెలుసుకోవాలనే ఆరాటంలేని జులాయి మనస్తత్వం ఇది మావగారి తప్పుకాదు మీ తప్పు

శ్రీకాంత్ భార్యను దగ్గరకు తీసుకోబోయాడు

ప్లీజ్ ఈ సంసార సుఖం ప్రతిరోజూ ఉండేదే కాని జీవిత సంఘటనలు పునశ్చరణ చేసుకునే సమయం సందర్భం ప్రతిరోజూ రాదు నా ప్రశ్నలకు మీరు సరయిన సమాధానాలు చెప్పి మీ తప్పులు వప్పుకొని మిమ్మల్ని మీరు తీర్చి దిద్దుకుంటానంటే మీరు చెప్పినట్లు దాంపత్య సుఖాన్ని

వెలుగు చీకట్లతో అరగంట గడిచింది

భార్య మాదిరి కాకుండా జడ్జీలా ప్రశ్నలు వెయ్యి వాది ప్రతివాదిలా నేనే సమాధానాలు చెప్తాను నా తప్పు నాకు తెలుసు కాని ఒక్కమాట

భార్యకు నెలతప్పించాను నేను తండ్రిని కాబోతున్నాను అని తన మగతనానికి పొంగి పోయినందువల్ల లాబంలేదు ఆ గర్భవతి అయిన బార్యకు కావలసిన మందులు ఇప్పిస్తేనే ఆ బాధ్యతను బాధ్యతాయుతంగా నెరవేర్చినట్లు అవుతుంది ప్లీజ్ పుట్ యువర్ క్వశ్చన్స్

ఇద్దరూ ఎదురెదురుగా చెరో కుర్చీలో కూర్చున్నారు


మీరు బి కాం తోపేరు డిగ్రీ ఉన్న నన్ను పెళ్ళి చేసుకోవటంలో అంతరార్థం ఇదివరకు ఇంత విమర్శగా ఈ విషయాలు మనం మాట్లాడుకోలేదు కోపంవద్దు ఆన్సర్ టుది పాయింట్

అరి చేతిలో రేఖల్ని అరనిమిషం చూసుకుని గొడ్డొచ్చిన వేళ అనే పాత కాలపు సామెత అప్లై చేసింది మా అమ్మ మీ పుట్టింటివారూ ఆర్థిక స్తోమత లేనివారు కావటంచేత వప్పుకున్నారు మా ఆస్తి అంతస్థు చూసి నువ్వూ సరేనన్నావు నాన్నగారి పరిస్థితి చూస్తూ సుపీరియారిటీ కాంప్లెక్స్‌తో నాకేంతే అనే టీమాతో డబ్బు ఖర్చుపెడుతూ నేను బాద్యతా రహితంగా తిరిగినప్పుడు నన్ను నాన్నగారు సకాలంలో మందలించలేదు నా సుపుత్రులు నా స్టేటస్‌కు తగినట్లు ఉన్నారని ఆయన అపోహతో సంతృప్తి పడ్డారు గాని మమ్మల్ని ఆయన కన్నెత్తి చూసి పట్టించుకోలేదు ఆ నేరం మాదికాదు నాన్నగారిది

ఈ అబిప్రాయం అమలకు రుచించలేదు తండ్రి గొప్పతనాన్ని చూసి కొడుకులు చదువుకోకుండా ఫాల్స్ ప్రెస్టేజ్‌తో నిరక్ష కుక్షిగా తయారవటం ఆ కన్నవారి తప్పేగాని ఆ సుపుత్రుల తప్పు కాదంటారు అట్లాఅని సంతృప్తి చెందటం ఆత్మవంచన కాదంటారా

చిరునవ్వుతో కుర్చీలో నుంచి లేచి సిగరెట్ వెలిగించాడు శ్రీకాంత్

మైడియర్ బెటర్‌హాఫ్ ఆత్మవంచన చేసుకున్నది తండ్రిగాని తనయుడుకాదు నా పదిహేనవ సంవత్సరంలో నైన్త్‌క్లాస్ చదువుతున్న రోజుల్లో ఓ జేబులో ట్రిబుల్‌ఫైవ్ సిగరెట్ పెట్టి మరో జేబులో రెడ్‌విల్స్ సిగరెట్ పెట్టి దాచుకుని ట్రిమ్‌గా తయారయి, ట్రంక్‌రోడ్ సెంటర్లో జపాన్ సిజర్ లైటర్‌తో సిగరెట్ వెలిగించుకుని దర్జాగా కాలుస్తూ సెక్స్ పత్రిక చదువుతూ నిల్చున్నప్పుడు ఈ నంబర్‌వన్ అడ్వొకేట్‌గారు చూసి ఇంటికొచ్చాక కూడా నన్ను మందలించక పోతే ఆత్మవంచన



ఎవరిది అర్థాంగీ? నా జేబులో సిగరెట్‌పెట్టి చూసి అమ్మనన్ను చీవాట్లువేసి నాన్నగారికి చెప్తే ఆయన కళ్ళజోడు సవరించుకుని హిందూ లా చదువుతూ నువ్వు మందలించు అని అమ్మను పురమాయించి నన్నసలు కేకలెయ్యక పోవటం ఎవరి ఆత్మవంచన పూర్ణాంగీ అన్నాడు

నిరుత్తరు రాలైంది అమల

## బెడ్‌రూం నంబర్ త్రీలో-

లాయర్ విశ్వనాథ్‌గారి రెండో కొడుకు బరత్ రాత్రి పదిన్నర వరకూ ఆలోచిస్తూ పడుకున్నాడు ఆటోగ్రాఫ్‌ల పుస్తకాలు అరడజను ఉన్నయ్యి

వాల్యూం వన్– తెలుగు హీరోలు

వాల్యూం టూ– తెలుగు హీరోయిన్‌లు

వాల్యూం త్రీ– తెలుగు సపోర్టింగ్ హీరో హీరోఇన్‌లు

వాల్యూం ఫోర్– తెలుగు సినీ ఆర్టిస్ట్‌లు

వాల్యూం ఫైవ్– తెలుగు డైరెక్టర్లు మ్యూజిక్ డైరెక్టర్లు

వాల్యూం సిక్స్– ఇతర బాషల నటీనటులు

ఆ టౌన్‌లో ఓ అబిమాన సంఘం జాయింట్ సెక్రటరీ రేపు ఉదయం ఎనిమిదీ నలభైఆరు నిమిషాలకు ఓ కొత్త తెలుగు చిత్రం రిలీజ్

• స్వాగత వాల్‌పోస్టర్లు అభినందన కరపత్రాలూ నిలువెత్తు దండలూ (కటౌట్స్‌కి) తోరణాలు కట్టడం అంతా పూర్తయింది

పక్కనే సోఫాలో వర్కింగ్ కమిటీ మెంబర్ అజిత్‌ప్రసాద్ అతను తొమ్మిదిన్నరకల్లా వచ్చేశాడు ఈ రాత్రి అతను ఈ గదిలోనే నైట్‌హాల్ట్ అజిత్ ఈ పరీక్షాధికార్లకు సరయిన అవగాహన దూరాలోచన లేదు కొత్త తెలుగు చిత్రం విడుదల రోజున పరీక్ష పెట్టడం ఓ హైలైట్ అని వాళ్ళ ఉద్దేశం నాలాంటి వాళ్ళు పరీక్షలు ఉండటంతో ఎంత మెంటల్ టార్చెర్

# ఏది కర్మ – ఏది ప్రయోజకత్వం

అనుభవిస్తున్నారో చూడు సూపర్ డాషింగ్. డేరింగ్ స్టార్ ఆప్ హీరోస్ కొత్త ఏక్షర్ పస్ట్‌షో పస్టుడే చూట్టానికి వీల్లేక పోయింది కదా ఈ అర్ధంలేని పరీకతో టౌన్ జాయింట్ సెక్రటరీనై ఉండి నేను ఎక్షర్ మాకటం ఎండ్‌లెస్ షేమ్

పోనీ పరీక్ష అయ్యాక మ్యాటినీకి వెళ్ళు మేమూ మళ్ళీ వస్తాం నీ తరపున పూలు నేను చల్లుతాను

డామ్‌షేమ్ ఓ చిన్న ఐడియా స్క్రీన్‌మీద ఎక్షర్ టైటిల్స్ ఎనిమిది నలభై ఆరుకి పడతయ్యి ప్రీవ్యూ ఇన్‌పర్‌మేషన్ ప్రకారం ఆన్‌ది స్క్రీన్ మన హీరో ఎఎయరెన్స్ ముప్పైఆరు నిమిషాల తరువాత అంటే తొమ్మిదీ ఇరవైరెండు నిమిషాలకి అంతేనా

అవును గురూ

సో పరీక్ష పదింటికి స్కూటర్ మీద అరగంటలో చేరొచ్చు కాలేజీకి కాకపోతే ఒక్కటే డిసప్పాయింట్ మెంట్

ఏమిటది

హీరోయిన్‌తో పస్ట్ డ్యూయట్ సాంగ్‌కి నేను ఎగ్జామినేషన్ హాల్లో ఉంటాను నా తరపున పేరు చెప్పి రెండు ఈలలువేసి మూడు గులాబీలు స్క్రీన్‌మీదికి విసిరెయ్యి మొదటి అఎయరెన్స్ సీన్ వరకే నాకు ప్రాప్తం

సిట్యూర్చాడు బరత్ ఆ డ్యూయెట్ సీక్వెన్స్‌లో అబిమాన హీరో స్టెప్స్‌ని ఊహించుకుని మనసులో ఆనందించాడు

బరత్ కళ్ళల్లో ఆనందబాష్పాలు

## బెడ్‌రూం నంబర్ ఫోర్‌లో

లాయర్ విశ్వనాద్‌గారి మూడో కొడుకు జయగోపీ

అక్టోబర్‌లో టెన్త్ పరీక్షలకు వెళ్ళాలి చదువు యందు శ్రద్ధ నార్మల్ మినిమమ్ కర్టెసీ అన్నట్టు మినిమమ్ మార్కులు వచ్చి ఆర్డినరీగా పాసయితే చాలనే మనస్తత్వం కాని ఆ మినిమమ్ మార్కులు వచ్చే సూచన కనిపించటంలేదు.

కంబైన్డ్ స్టడీస్ కోసం రెండేస రోజులకు ఒక్కొక్క క్లాస్ మేట్ వస్తాడు లేదా తనే వాళ్ళింటికి వెడతాను అట్లా వెళ్ళానని ఇంట్లో చెప్పి సినిమాకు వెళ్ళటం అద్దె పుస్తకాల షాపులో సెక్స్ పుస్తకాలు చదవటం అతని హాబీ

ఈ కళ్ళు ఎవరివి?

ఈ ముక్కు ఎవరిది?

ఈ నుదురు ఏ తారది?

ఈ పెదవులు ఏ తారవి?

ఇలాంటి పోటీల్లో విదిగా పాల్గొంటాడు ఇప్పుడు పరీక్ష హాల్లో కాపీలు ఎట్లాకొట్టాలి అనే సబ్జెక్ట్ మీద తన క్లాస్‌మేట్ రామనాదంతో ఆ రాత్రి చర్చ ప్రారంబించాడు

రామూ ఈ రోజుల్లో న్యాయానికి కూడులేదని అందరూ అనుకుంటున్నారు కోటి విద్యలూ కూటికొరకేకదా న్యాయమైన కూడు దొరకనప్పుడు అసలు విద్య ఎందుకూ?

బ్రదర్ న్యాయానికి కూడు లేదంటే అన్యాయానికి ఉన్నట్లేగా అంటే కావాల్సింది కూడే కనుక న్యాయాన్యాయాల విచక్షణ అక్కర్లేదు అసలు కూడు అనేది దారిద్ర్య రేఖకు అడుగున ఉన్నవారి బాష బోజనం అనేది మిడిల్ క్లాస్ వారి బాష మీ బాబుగారి లాంటి గౌరవ ప్రదమైన దనవంతులు వాడవలసిన బాష విందు బోజనం లంచ్ డిన్నర్ ఇత్యాది అంచేత అన్యాయం చెయ్యనిది ఇవన్నీ లబించవు

కిటికీలో నుంచీ వీదిలోకి సిగరెట్ విసిరేశాడు రామనాదం

సో న్యాయాన్యాయాలకు కావలసింది విద్య ఇటీజ్ మస్ట్ ఒప్పుకున్నాను స్వాతంత్ర్యం అందరి హక్కు ప్రేమ యువతీ యువకుల వయస్సు హక్కు, అట్లాగే కాపీ కొట్టటం విద్యార్థుల పరీక్ష హక్కు అవునా? అన్నాడు జయగోపి

కరెక్ట్ చదివి బట్టీ పట్టటం మనవల్ల కానిపని ఈ సారి మనం పాసవాలి అంటే కాపీకొట్టాల్సిందే ఆ లిటరేచర్ కోసం సెకండ్ హ్యాండ్ బుక్ షాప్స్‌లో ఎంక్వయిరీ చేద్దాం అన్నాడు రామనాదం

★ ★ ★ ★ ★ ★

మరో వారం గడిచింది డాక్టర్ విజయ్ ప్రసాద్‌కి ఓ పెద్ద హోటల్లో పార్టీ ఏర్పాటు చేసేరు లాయర్ విశ్వనాద్ మాసపత్రిక ఎడిటర్ నందకిశోర్ ఈ ముగ్గురూ పాతిక సంవత్సరాల నుంచీ స్నేహితులు నాలుగో వ్యక్తి పరశురాం ఓ ఇండస్ట్రియలిస్ట్ ఈ ముగ్గురికీ కావల్సిన వాడు

ఎ స సూట్ మొదటి రౌండ్ పూర్తయింది నలుగురూ మాటల్లో–––

మనం ఇక్కడ ఇట్లా పార్టీ చేసుకుంటున్న సంగతి మన ఎల్లలకు తెలుసని నా ఉద్దేశం అన్నాడు విశ్వనాద్

ఎం తెలిస్తే దిసీజ్ నాటె క్రైం ప్రబుత్వ ఖజానాకు పరోక్షంగా సహాయం చేస్తున్నాం ఎక్సైజ్ రెవెన్యూ నాలుగు వందల యాభై కోట్లు దాటింది ఎగ్రేట్ ఎచీవ్ మెంట్ డాక్టర్ కామెంట్

మీ ఎల్లలు మందు కొట్టకండి మానాన్నగారూ అని ప్రబోదాత్మక గీతం పాడారా అంత దుర్మార్గులా మీ ఎల్లలు నో ది సీజే సోషల్ స్టేటస్ అన్నాడు నంద కిషోర్ సెకండ్ రౌండ్‌కి సీసా మూత తియ్యబోతున్నాడు చెయ్యి పుచ్చుకున్నాడు విశ్వనాద్

ఎల్లలేం చేస్తున్నారు అడిగాడు విశ్వనాథ్

పెద్దవాడు హోల్‌సేల్ లిక్కర్ కంపెనీలో క్లర్క్ రెండోవాడు పెయింట్స్ షాప్‌లో సేల్స్‌బోయ్ మూడోవాడు ఓ చిన్న ఫ్యాన్సీ షాప్‌లో బాగస్తుడు అమ్మాయి ఇంటర్ తప్ప టైప్ నేర్చుకుంటూ ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలకు కూర్చో బోతున్నది చిరునవ్వుతో చెప్ప స్పూన్‌తో చికెన్ తీసుకున్నాడు

అయ్యా నాట్ ఎషేమ్డ్

ఎందుకు

ఎల్లల్ని వృద్ధిలోకి తీసుకురాలేనందుకు


మీ ఎల్లలు? తెలిసే ఈ ప్రశ్న వేశాడు నందకిషోర్

ఇంకా అదమ స్థితిలో అన్ని విషయాలూ చెప్పేడు

డాక్టరు ఇండస్ట్రీయలిస్ట్ పరశురాం శ్రోతలే అయినారు

డాక్టర్ బాబూ మీ ఎల్లలు అన్నాడు పరశురాం

తన ముందున్న గాజు గ్లాసును తీస పగుల గొట్టేడు డాక్టర్ ఆయన కోపం తారాజువ్వలా తారస్థాయికి వెళ్ళి మళ్ళీ దిగి వచ్చింది



ఫ్రెండ్స్ నేనసలు పేషంట్స్‌తో సతమతమౌతూ నా భార్యా పిల్లల్ని గురించి ఆలోచించడం లేదు. భార్యా భర్తల బెడ్‌రూం ఒకటే గనక, పరస్పర అవసరాలు ఇద్దరికీ ఉండడంచేత భార్యను మాత్రమే చూస్తున్నాను గాని పిల్లల విషయం పట్టించుకోవడం లేదు. అయినా నా ముగ్గురు పిల్లలూ పన్నెండేళ్ల లోపు వాళ్ళు. నా భార్య వారికి తల్లే కాదు, తండ్రికూడా. ఆవిడే గార్డియన్. వాళ్ళని తీర్చిదిద్దవలసిన బాధ్యత ఏనాడో ఆవిడకే వప్పగించాను. నేను ఆర్థిక తండ్రినే కాని, సంరక్షక తండ్రిని కాను. అందులో ఈ కాలపు పిల్లల్ని దార్లో పెట్టే తెలివి తేటలూ, మేధస్సు, ఓపికా, టెక్నిక్ నాకు లేదు అన్నాడు డాక్టరు

మేధస్సు టెక్నిక్ అంటే ప్రశ్నించాడు విశ్వనాథ్

పిల్లల్ని ఏదో బ్రహ్మాండమైన చదువు చదివించి గొప్ప ఉద్యోగస్తుల్ని చేద్దామనే సామాజిక భావంతో అధికారాన్నంతా తమ గుప్పెట్లోనే పెట్టుకుని ఏమీ చెయ్యలేక వాళ్ళ పతనానికి కారణ భూతులవుతారు కొందరు తండ్రులు నాబోటివారు సర్వాధికారాలనూ భార్యకే వప్పగిస్తారు కాకపోతే ఆ భార్య సమర్ధురాలై ఉండాలి అన్నారు డాక్టర్

పరశురాం భావాల్లో కదలిక కలిగింది


నేను భార్యదే బాధ్యత అంతా అనే సిద్ధాంతాన్ని వప్పుకోను పిల్లల విషయంలో భార్యాభర్తల బాధ్యత చెరిసగం మా పెద్దవాడు డాక్టర్ ఎం డి విశాఖపట్నంలో ఉన్నాడు రెండో వాడు ఇన్‌కంటాక్స్ ఇన్‌స్పెక్టర్ మూడో వాడు ఎ ఏ చేస్తున్నాడు నాలుగో వాడు బి ఇ మెకానికల్ రెండో సంవత్సరం చదువుతున్నాడు ఐదోవాడు ఇంటర్ చదువుతున్నాడు వీళ్ల కోసం నేను ఎన్నిపాట్లు పడ్డానో ఇంకా పడుతున్నానో ఆ పరమాత్ముడికి ఎరుక నావ్యక్తిత్వం నా సహనం నాస్టేటస్ అంతా మరిచిపోయి వాళ్ళ పురోభివృద్ధికోసం చెయ్యవలసిందంతా చేశాను ఇంకా చెయ్యవలసింది ఎంతో ఉన్నది కర్త కర్మ క్రియల యందు నమ్మకం కూడా ఉండాలి అన్నాడు పరశురాం

మరో రెండు రోజులు గడిచాయి ఆ రోజు సాయంత్రం లాయర్ విశ్వనాథం ఇంటికొచ్చే సరికి శ్రీకాంత్ ఫోన్లో ఎవరితోనో మర్షణ పడుతున్నాడు ఆయన నల్లకోటు విప్పి డ్రెస్ మార్చుకుని టిఫిన్ చేసి ఆఫీస్ రూంలోకి వచ్చేసరికి అరగంట దాటింది

ఆఫీస్ రూంలో పార్టీలు ఇవతల రూంలో కొన్ని లా పుస్తకాలు ఐ పి సి ఎవిడెన్స్ యాక్ట్ చదువుతూ శ్రీకాంత్ ఎదురుగా ఓ కొత్త వ్యక్తి

తండ్రి రాగానే తను కుర్చీలో నుంచీ లేచి ఇవతల కుర్చీలో కూర్చున్నాడు శ్రీకాంత్ ఆ కొత్త వ్యక్తి ఆయనకు నమస్కరించాడు

మీరు జానకి రామయ్యగారు ఇందాక ఫోన్లో



# గణిత శాస్త్రఖని అద్భుత మేధావి రామానుజన్

గణిత శాస్త్రంలో అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి అతి చిన్న వయస్సులోనే కన్నుమూసిన భారతీయ మహా మేధావి శ్రీ శ్రీనివాస్ రామానుజన్ శతజయంతి డిసెంబరులో మద్రాసులో జరుగుతుంది ఈ సందర్భంగా మద్రాసులో అంతర్జాతీయ సదస్సులు కూడా నిర్వహిస్తారు

రామానుజన్ దక్షిణ భారత దేశంలో - తమిళనాడులో 1887 డిసెంబరులో జన్మించారు ఆయన తను కనిపెట్టిన అద్భుతమైన 4 000 గణిత శాస్త్ర సూత్రాలను మూడు మామూలు నోట్ పుస్తకాల మీద చిత్తు కాగితాల మీద మాత్రం రాసిపెట్టి తన 32వ ఏటనే కన్నుమూశారు

ఒక మామూలు గుమాస్తా కుమారుడైన రామానుజన్ తన స్వస్థలమైన కుంభకోణంలోని పాఠశాలలో విద్యాభ్యాసం చేసి ఆ తర్వాత అక్కడి నుండి గణిత శాస్త్రానికి సంబంధించిన సృజనాత్మక అన్వేషణకు బయల్దేరారు తన సొంత మేధాశక్తితో గణిత శాస్త్ర సూత్రాలపై పరిశోధన జరిపారు

రామానుజన్ తాను కనిపెట్టిన వాటిలో 1008 పైగా ఆధునిక గణిత సిద్ధాంతాలను ఎట్టి రుజువులు లేకుండా పాశ్చాత్య ప్రపంచంలోని ప్రముఖ సాంకేతిక విషయాల పత్రికలకు పంపించారు అతడి మేధాశక్తిని స్వయం ప్రతిభని ప్రసిద్ధ బ్రిటిష్ గణిత శాస్త్రవేత్త జి హెచ్ హార్డీ గుర్తించి 1913లో రామానుజన్‌ను కేంబ్రిడ్జి యూనివర్సిటీకి తీసుకెళ్లారు

రామానుజన్ సుమారు ఆరేళ్ళ పాటు ఇంగ్లండులో ఉన్నారు ఆయనకి రాయల్ సొసైటీలో ఫెలోషిప్ లభించింది స్వల్ప అస్వస్థత అనంతరం 1919 లో ఆయన స్వదేశానికి తిరిగి వచ్చారు అయితే ఆ మరుసటి సంవత్సరమే ఆయన క్షయ వ్యాధితో కన్నుమూశారు

88 ఏళ్ల వృద్ధురాలైన రామానుజన్ సతీమణి శ్రీమతి జానకీ అమ్మాళ్‌కి ఇటీవల హిందూజా ఫౌండేషన్ వారు 20 వేల రూపాయల నగదు బహూకరించారు ఆమెకు నెలకు వెయ్యి రూపాయలు పెన్షన్ చెల్లించే ఏర్పాటు చేస్తున్నట్లు కూడా ఆ సంస్థ ప్రకటించింది రామానుజన్ శతజయంతి సందర్భంగా హిందూజా ఫౌండేషన్ రెండు రకాల స్కాలర్‌షిప్‌లను కూడా ప్రవేశపెట్టింది

జార్జి ఆండ్రూస్ అనే పెన్సిల్వేనియా స్టేట్ యూనివర్సిటీ గణిత శాస్త్ర వేత్త రామానుజన్ నోట్ పుస్తకంపైన -130 పేజీల చిత్తు కాగితాల మీద రాసిన అంశాలను ఒక క్రమంలో కూర్పు చేయడానికి ఏళ్ల తరబడి శ్రమించాయి డాక్టర్ ఆండ్రూస్‌కి ఈ నోట్స్ 1976లో కేంబ్రిడ్జ్ లోని ట్రినిటీ కళాశాల గ్రంథాలయంలో దొరికింది

గణిత శాస్త్ర వేత్తలు ఒక అర్ధ శతాబ్దం పాటు సాధించ లేక పోయిన విషయాలను రామానుజన్ సాధించినట్లు డాక్టర్ ఆండ్రూస్ తెలుసుకున్నారు

ఆల్జీబ్రాయిక్ అంశాలను విశ్లేషించ గల ప్రత్యేక ప్రోగ్రాం లను కలిగి ఉన్న కంప్యూటర్లు రామానుజన్ సిద్ధాంతాల వెనుకగల ఆలోచనలను సాధారణ గణిత శాస్త్రజ్ఞులు కూడా తెలుసుకునేందుకు వీలు కల్పిస్తున్నాయి ఆధునిక భౌతిక శాస్త్రం కూడా కాస్మాలజీ కి చెందిన సూపర్‌స్ట్రింగ్ థీరీ నుంచి మాలిక్యులర్ వ్యవస్థల 'స్టాటిస్టికల్ మెకానిక్స్ వరకు నంబర్ థీరీ కాంప్లెక్స్ అనాలిసిస్ ల అన్వేషణపై ఎక్కువ ఆధారపడుతోంది ఇవి రెండూ కూడా రామానుజన్ తన సొంత ప్రపంచంలో ఊహించినవే

రామానుజన్ తన చరమ దశలో కేవలం ఒక్క ఏడాదిలో జరిపిన కృషి ఒక మహా గణిత శాస్త్రజ్ఞుని జీవిత కాలపు కృషికి సమాన మని విస్కాన్సిన్ యూనివర్సిటీ పరిశోధకుడు రిచర్డ్ యాస్కే పేర్కొన్నారు

గణిత శాస్త్రవేత్తగానే గాక మానవ మస్తిష్కం ఎట్టి అద్భుతాలను చేయగలదో రుజువు చేయడంలో కూడా రామానుజన్ ప్రాముఖ్యం వహించారని డాక్టర్ యాస్కే అన్నారు ఇలాంటి సామర్థ్యం గల వారు ఎంతో అరుదుగా ఉంటారు వారు ఎంతో విలువైన వారు అని ఆయన అన్నారు (యు ఎన్ ఐ ఎస్)

# ఏది కర్మ – ఏది ప్రయోజకత్వం

మాట్లాడుతున్నది వీరితోనే మన భరత్ వాడి అభిమాన హీరో కొత్త సినిమా టికెట్లు రెండు ఇవాళ ఎన్స్ట షో కి ఎవరి చేతనో వాళ్ళమ్మాయికి పంపాట్ట మీతో కంప్లైంట్ చేద్దామని వచ్చారు అని రెండు టికెట్లు ఆయనకు ఇచ్చాడు శ్రీకాంత్

మీ అమ్మాయి మా భరత్ పరిచయస్తురాలా క్లాస్‌మేట్సా టికెట్లు ఎవరిచేత ఎప్పుడు ఎట్లా పంపించాడు వేరే ఉత్తరం కూడా ఉన్నాయా ఒక్క సారే అపరిచయస్తు రాలికి సినిమా టికెట్లు ఎందుకు పంపిస్తాడు మీ అమ్మాయిని కూడా తీసుకు వస్తే బావుండేదేమో అన్నాడాయన

ఆ పిల్ల తండ్రి కోపాన్ని దిగమింగుకున్నాడు సరే ఆ ని విషయాలూ పోలీస్ డిపార్ట్ మెంట్ వారే చూసారండి అంతదాకా ఎందుకని కన్నతండ్రిగా కొడుక్కి బుద్ధి చెప్తారని వచ్చాను మీలో లీగల్ సుంస్త్వాన్నే చూశానుగానీ కన్నతండ్రి బాధ్యత కనిపించలేదు మీ అడ్వొకేట్ ఇన్‌డివిడ్యుయాలిటీ మీ కడుపున పుట్టిన బిడ్డల్ని తీర్చిదిద్దలేకపోయింది క్షమించండి వెళ్ళొస్తాను అని వెళ్ళిపోయాడాయన

సెర్వెంట్లు డోర్ తెరుకుని భరత్ వచ్చాక ఆ ఇరవై రెండేళ్ల వాడినీ బెల్టు తీసుకొని వాతలు తేలేట్లు బాదాడు పది నిమిషాలు ఓర్చుకుని శరీరాన్ని వప్పగించాడు భరత్ ఇక ఓర్చుకోలేక ఎదురు తిరిగి ఆ బెల్టుని లాక్కుని కిర్సనాయిలు పోసి తగలబెట్టి ఆ మసి చూడిదను వళ్ళంతా రాచుకున్నాడు భోజనం చేసి తన గదిలో పడుకున్నాడు ఒక రాత్రి వేళ తల్లి వెళ్ళి చూస్తే భరత్ గదిలో లేడు అప్పుడు అర్ధరాత్రి రెండున్నరయింది

* * * * *

భరత్ కనిపించటం లేదని నందకిశోర్‌కు ఫోన్ చేసేడాయన మరో అరగంటలో వచ్చాడు నందకిశోర్ విషయాలు చెప్పేడు విశ్వనాథ్


ఇంత వరకూ నేనూ నా పత్రిక నా జర్నలిజం నా స్టేటస్ నా సన్మానాలూ ప్రశంసా పత్రాలు అభినందన సభలు ఎందరెందరో ఏర్పాటు చేసిన ఇంకా ఏర్పాటు చెయ్యబోతున్న పార్టీలే నా సర్వస్వం ఆనందమయ జీవితం అనుకున్నాను నేనూ నా పిల్లల విషయంలో బాధ్యతగా ప్రవర్తించనేలేదు వాళ్ళు ఎడిటర్‌గారి పిల్లలనే అహంభావపు ఫోజుని కప్పుకుని తిరిగారే కాని తమ భవిష్యత్తును గురించి ఆలోచించనే లేదు తండ్రి స్టేటస్‌ని కప్పుకుని అదే రెడ్ కార్పెట్‌గా భావించి దానిమీద రాయల్ ఉయ్‌గా తిరిగే పిల్లల గతి ఇంతే తండ్రి టెలిఫోన్ కొడుకులకు కామధేనువు ఒక్క ట్రంక్‌కాల్ బిల్లుని తనుగా సంపాదించి కట్టలేని ప్రతి వాళ్ళు బలిసిన కొడుకూ తండ్రి స్టేటస్ మీద జీవితాన్ని ఫైలా పచ్చీస్‌గా గడిపేవాడే ఆవేదనతో అన్నాడు నందకిశోర్

శ్రీకాంత్‌కి ఏదో మాట్లాడాలని అనిపించింది ఈ మాటలతో ఆతనికి ధైర్యం వచ్చింది.

సార్ ఒక్క సందేహం మా అమ్మగార్ని అడిగితే కర్మ అంటుంది మా నాన్న గార్ని అడిగితే అప్రయోజకులు అని మమ్మల్ని నిందిస్తారు ఏది కర్మ ఏది సత్యం కొన్ని వందల లా పుస్తకాలు ఉన్నాయి నేనూ వీలయినప్పుడు చదువుతున్నాను చిన్నప్పట్నించీ కన్న పిల్లల మీద దృష్టి ఉంచి వారిని సవ్యమైన రీతిలో తీర్చిదిద్దలేని తల్లి దండ్రుల్ని శిక్షించటానికి లీగల్ పాయింట్స్ ఏమయినా ఉన్నయ్యా మీరు బాధ్యతా రహితంగా అశ్రద్ధగా వదిలేసి నందువల్లే మేం ఇట్లా చెడిపోయాం మా భవిష్యత్తును నాశనం చేసుకున్నాం అని తండ్రి మీద నేరారోపణ చెయ్యటానికి చట్టంలో ఏదయినా ప్రొవిజన్ ఉన్నదా మీరే చెప్పండి అన్నారు శ్రీకాంత్

విశ్వనాథ్ నందకిశోర్ ఒకరినొకరు చూసుకున్నారు సమాధానం చెప్పలేకపోయారు

ఒకరిది లీగల్ బ్రైన్ మరొకరిది ఎన్నో విషయాల్నీ సమస్యల్నీ సంఘాన్నీ సమాజాన్ని రాజకీయాల్నీ వంటబట్టించుకున్న మనో విశ్లేషణా భావంతో ఆలోచించే కంప్యూటరైజ్డ్ బుర్ర కాని పిల్లల పెంపకం విషయానికొచ్చే సరికి ఇద్దరూ అట్టర్ ఫెయిల్యూర్ కారణం? స్టేటస్ అభిజాత్యం ఈ రెండూ కలిసి వారిపేరు ప్రతిష్ఠల్ని ద్విగుణీకృతం




చేస్తూ పిల్లల జీవితాల మీద దెబ్బ తీసినయ్యి ఒక్క ప్రభుత్వోద్యోగి ఒక్క బ్యాంకు ఉద్యోగి ఒక్క ఇంజనీరు వారి పిల్లల్లో ఎవ్వరూ లేరు

శ్రీకాంత్ బి కాం పూర్తి చేస్తాడా? భరత్ తిరిగి ఇంటికి వస్తాడా? జయగోపీ కాపీ కొట్టకుండ టెన్త్ క్లాస్ పాసవుతాడా? అనేది సంచలనాత్మకమైన సమస్యకాదు నందకిశోర్ కొడుకులకి గవర్నమెంట్ ఉద్యోగమో బ్యాంక్ ఉద్యోగమో వస్తుందా అనేది ప్రధానమైన సమస్యకాదు, ఇట్లా ఈ సమాజంలో ఎందరో!

మరో వారం గడిచింది లాయర్ విశ్వనాథ్ గుళ్ళూ గోపురాలూ స్వాములవార్లూ జ్యోతిష్కులు చుట్టూ తిరుగుతున్నాడు వీలయినపుడు తనూ అనుసరిస్తున్నాడు నందకిశోర్

శాస్త్రి గారు పురాణం చెప్తూ కర్మ సిద్ధాంతాన్ని గురించి చెప్తున్నారు

కర్మలు మూడు రకాలు ప్రారబ్ధ కర్మ ఈ జన్మలోనే అనుభవించ వలసినది (2) సంచిత కర్మ గత జన్మలో కూడ బెట్టినవి (3) ఆగామి కర్మ రాబోయే జన్మలలో ఫలించేవి ఆ కర్మలు ఎంతటి వారయినా అనుభవించక తప్పదు ఈ రోజుల్లో కపట చిత్తులూ డాంబికులూ, దుష్కార్యాలు చేసిన వారూ సుఖంగా జీవితాన్ని గడపటం చూస్తున్నాం అంటే వారు గతంలో చేసిన సత్కర్మ యొక్క మంచి ఫలితాలను ఇప్పుడు అనుభవించటం వల్ల మంచి జీవితాన్ని గడుపుతున్నారు ఇద్దరూ విన్నారు నిజమో కాదో వారికి అర్థం కాలేదు

మరొకరోజు శాస్త్రి గారు చెపుతున్నారు

ఎవరు స్వశక్తి మీద ఏ ప్రయత్నమూ చేయకుండా ఆడంబరంగా తిరుగుతూ కాలాన్ని వ్యర్థం చేస్తారో ఎవరు ఎంత మేధావి అయినా తన బాధ్యతను విస్మరించి సంచరిస్తారో అట్టి వానికి కర్మ పాశ ఎద్దుడు అనే సూత్రం వర్తించదు మానవ జన్మ ఎత్తి నందుకు భవిష్యత్తుకై మంచి పునాదులు వేసుకునే శక్తి మనలోనే ఉన్నది

ఇద్దరూ ఇంటికి వచ్చారు భార్యా బిడ్డలతో ఈ విషయాలు ముచ్చటించారు

ఏది కర్మ ఏది సమర్థత అనే సూత్రంలో నా దొక చిన్న సందేహం నాన్న గారూ మనదేశంలో ఉన్న రిజర్వేషన్ల కోటాల వల్ల కొన్ని వర్గాల వారు అనేక విధాలుగా ప్రయోజనాలు పొందుతున్నారు కొన్ని వర్గాల వారు ఈ కారణం చేత అప్రయోజకులుగా పరిగణించ బడుతున్నారు వారు చేసిన సత్కర్మలు ఏవి? వీరు చేసిన దుష్కర్మలు ఏవి? ఏది కర్మ ఏది బాధ్యత ఏది ప్రయోజకత్వం ఏది అప్రయోజకత్వం? అని ప్రశ్నించాడు హోల్ సేల్ లిక్కర్ కంపెనీలో గుమాస్తాగా పని చేస్తున్న నందకిశోర్ పెద్ద కొడుకు వరప్రసాదరావు □